ఓం సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయ నమః

శ్రీ సాయి లీలామృతము

అధ్యాయము - 21

కాలాని కవ్వల

బాబా కీర్తి 1914 నాటికి అన్నిదిక్కులా వ్యాపించి ఉదయసూర్యుని శోభలా నానాటికీ వృద్ధి చెందుతున్నది. ఎందరెందరో భక్తులు శిరిడీ వచ్చిపోతున్నారు. కాని బాబా శిరిడీ వచ్చిన మొదటి రోజుల్లోనే, "ఇక్కడ పెద్ద భవనాలు లేస్తాయి. పెద్ద పెద్ద వారొస్తారు. వైభవంగా ఊరేగింపులు జరుగుతాయి. గుఱ్ఱము, రథము గూడ వస్తాయి" అన్నారు. ఆ 'పిచ్చిఫకీరు' ఆలోచనలకు అందరూ నవ్వుకున్నారుగాని, 1914 నాటికి యివన్నీ నిజాలయ్యాయి. ఒకరోజు జోగ్ భార్యకు ఊరి బయట వేపచెట్టు ప్రక్కనున్న జాగా చూపి, "ఇది మా స్థలము. ఇక్కడొక భవనం లేస్తుంది. మేమక్కడే వుంటాము. పెద్దలు నన్నక్కడ కనిపెట్టుకొని సేవలు చేస్తారు" అన్నారు. ఆమెకు ఆ మాటలు అర్థం కాలేదు.

బాబా అప్పుడప్పుడు ఉబ్బసంతో బాధపడుతుండేవారు. అది వచ్చినప్పుడు ఆయన ఆహారం గూడ తీసుకోలేకపోయేవారు. సంకల్పమాత్రాన భక్తుల వ్యాధులు తగ్గించగల ఆయనలా బాధపడడం చిత్రమే. అనుభవించి తీరవలసిన కర్మఫలాన్ని భక్తులు అనుభవించలేనప్పుడు వారి జబ్బులు ఆయన స్వీకరించేవారు. **భక్తులపై తమకుగల ప్రేమను వారికలా తెలిపి, వారి భక్తిశ్రద్ధలను బలపరచి, ఆయన ఉద్ధరిస్తారు.** అయినా ఆయన ఆ బాధలు అనుభవిస్తున్నప్పుడు చూచిన భక్తుల ఆందోళన, నిస్సహాయతలు వాళ్ళల్లోని మానవత్వాన్ని పెంచుతాయి. అంటే వారి యొక్క అస్వస్థత గూడ భక్తులకు శిక్షణే. సం॥ 1915లో ఆయనలా బాధపడుతుంటే చూడలేక పురందరే ఏడ్చేసాడు. సాయి, "ఎందుకేడుస్తావు? మూడునాల్గు రోజులలో తగ్గిపోతుంది, రెండురోజుల క్రిందటే నిన్ను రమ్మని వ్రాయమని కాకాతో చెప్పాను" అన్నారు. నిజానికతను వ్రాసే లోపలే "నీవు వ్రాయవద్దు. అతడే వస్తున్నాడు" అన్నారు బాబా. సరిగా అప్పుడే అక్కడ పురందరే హృదయంలో శిరిడీ వెళ్ళాలన్న ప్రేరణ కల్గింది. తర్వాత ఆయన చెప్పినట్లే ఆ బాధ తగ్గిపోయింది.

బాబా తమకు జబ్బుచేసినపుడు సామాన్యంగా మందు, భిక్ష తీసుకొనేవారుగాదు. అయినా ఆ భిక్షపై జీవించే జీవులకోసం ఆయన విధిగా భిక్షకెళ్ళేవారు. నడవలేనప్పుడు తమను పట్టుకొని భిక్షకు, లెండీకి తీసుకెళ్ళమనేవారు. అయినా వారిలో దైన్యము, అసహాయతా కన్పించేవిగావు. ఒకసారి ఒక భక్తుడు ఒక చక్రాల కుర్చీ సమర్పించాడు గాని, ఆయన దానినెన్నడూ వాడలేదు. అరుదుగా ఆయనే చికిత్స చేసుకొనేవారు. ఒకసారి కండ్లకలక వస్తే, మిరియాలు నీటిలోనూరి ఆ ముద్దను కళ్ళల్లో పెట్టుకున్నారు. త్వరలో ఆ బాధ తగ్గిపోయింది. ఒక్కొక్కప్పుడు మలబద్ధకానికి సోనాముఖీ కషాయం కాచి భక్తులకిచ్చి సాయిగూడ సేవించేవారు.

సం॥ 1916 లో ఒక వింత జరిగింది. విజయదశమికి వచ్చిన భక్తులతో శిరిడీ వీధులు కిటకిటలాడుతున్నాయి. నాటి సాయంత్రం అందరూ పూజాద్రవ్యాలు తీసుకొని, మేళతాళాలతో ఊరి పొలిమేరకు వెళ్ళి సీమోల్లంఘనము పూజచేసి వస్తున్నారు. పూర్వం రాజులు ఆ రోజున దిగ్విజయానికి బయలుదేరి పొలిమేరలు దాటేవారని చెబుతారు. అందరూ శమీపత్రము, ఆలింగన, నమస్కారాలు యిచ్చి పుచ్చుకొని, పాతద్వేషాలు మరచి నాటినుండి పరస్పరం

ప్రేమభావం వహిస్తారు. అలా సీమోల్లంఘనం చేసి అందరూ తిరిగి వస్తూండగా బాబా ఉగ్రులై తమ తలకున్న రుమాలు, కఫ్నీ, లంగోటా తీసి ధునిలో పారేసి, అగ్నికణాలవంటి కళ్ళతో మసీదు ముంగిట నగ్నంగా నుంచున్నారు. వారిలో ఒక దివ్యమైన వర్చస్సు ప్రస్ఫుటమైంది. "మూఢులారా! ఇప్పుడు చూచి నేను హిందువునో, ముస్లింనో తేల్చుకోండి!" అని కేకలేశారు. అందరూ భయపడిపోయారు. చివరకు కుష్ఠురోగి భాగోజీ సాహసించి ఆయన నడుముకు లంగోటా చుట్టి, "బాబా, శుభమా అని సీమోల్లంఘనం జరుగుతూంటే మీరెందుకిలా భక్తులను భయపెడతారు?" అన్నాడు. కాని సాయి సట్కా నేలకేసికొడుతూ, "ఈ దినమే నా సీమోల్లంఘనం!" అని కేకలేశారు. ఆ మాటలెవరికీ అర్థంగాలేదు. నాడు చావడి ఉత్సవం జరుగదని భక్తులు తలచారు. కాని కొంతసేపటికి బాబా శాంతించి, గుడ్డలు ధరించి తమ ఆసనంపై కూర్చున్నారు. రాత్రి 11 గంటలకు జరిగిన చావడి ఉత్సవంలో మామూలుగా పాల్గొన్నారు.

తర్వాత కొద్దికాలానికి, స్థానిక భక్తుడు రామచంద్రపాటిల్‌కు జబ్బుచేసి, ఎన్ని చికిత్సలు చేసినా తగ్గలేదు. అతడు భయంతో సాయిని స్మరిస్తున్నాడు. ఒకరాత్రి అతనికి బాబా సాక్షాత్కరించారు. ఆయన పాదాలపై బడి, తన అంతిమ ఘడియ యెప్పుడో తెల్పమని పాటిల్ కోరాడు. "భయం లేదు. మృత్యుదేవత ఉత్తర్వు రద్దయింది. త్వరలో నీ జబ్బు తగ్గుతుంది. కాని నాకు తాత్యా గురించే ఆందోళనగా వున్నది. అతడు సం॥ 1918, విజయదశమి రోజున మరణించవలసివున్నది. ఈ సంగతి ఎవరికీ చెప్పవద్దు" అన్నారు బాబా. రామచంద్ర పాటిల్ కొద్దిరోజులలో కోలుకొన్నాడు. గాని, తాత్యా గురించి కలత చెంది, ఆ విషయం బాలాషింపీకి మాత్రం చెప్పాడు.

బాబా తాము సంకల్పించిన కార్యాలు నెరవేర్చమని ఎవరినీ అర్థించరు, ఆజ్ఞాపించరు. భగవంతుడే ఆయన యజమాని. ఆయన ఎవరినర్థించాలి? అంతటా నిండిన అన్ని జీవుల చైతన్యమే ఆయన గనుక, ఆయన సంకల్పమే వ్యక్తుల మనస్సులను, పరిస్థితులనూ ఆదేశించి నెరవేర్చేది. నాగపూర్‌కు చెందిన కోటీశ్వరుడు బాపూసాహెబ్ బూటీ ఒకనాడు సిద్ధపురుషుడైన హజ్రత్ తాజుద్దీన్ బాబా గారిని దర్శించాడు. ఆయన "నీవిక్కడికెందుకొచ్చావ్? నీ గురువు శిరిడీలో నీకోసం వేచియున్నాడు, త్వరగా వెళ్ళు!" అన్నారు. అతడు త్వరలో సాయిని దర్శించి ఆయన దివ్య మహిమకు మంత్రముగ్ధుడై, తరచూ శిరిడీలో ఎక్కువ కాలముండసాగాడు. కనుక అక్కడే ఒక భవనం నిర్మించుకోదలచాడు. అతడు ఒక రాత్రి దీక్షిత్ వాడాలో నిద్రిస్తుంటే కలలో బాబా కన్పించి, శిరిడీలో ఒక భవనము, అందులో ఒక పూజామందిరమూ నిర్మించమని ఆజ్ఞాపించారు. అతడికి మెలకువ వచ్చి చూచేసరికి, ప్రక్కనే శ్యామా కలవరిస్తూ కన్నీరు కారుస్తున్నాడు. నిద్రలేపి, కారణమడిగితే, "స్వప్నంలో బాబా కన్పించి, 'ఒక భవనము, మందిరమూ నిర్మించండి, నేనక్కడుండి అందరి కోరికలూ తీరుస్తాను!' అని స్పష్టంగా చెప్పారు. అందుకు నాకు భావోద్రేకం కలిగింది" అన్నాడు! శ్యామా, కాకాదీక్షిత్‌ల సహాయంతో ప్లాను గీయించి బాబా అనుమతి, ఆశీర్వచనమూ పొందాడు బూటీ. వెంటనే పని ప్రారంభమై త్వరగా క్రింది అంతస్థు పూర్తయింది. సాయి నిత్యమూ లెండీకి వెళ్ళి వచ్చేటప్పుడు తగిన సూచనలిస్తూ వుండేవారు. పూజామందిరములో మురళీధరుని ప్రతిష్ఠకు ఒక వేదిక నిర్మించాలన్నాడు బూటీ. బాబా, "అది పూర్తికాగానే అందులో నేనే వుంటాను. మనమందరమక్కడే ఆడుకొంటూ ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా వుందాం" అని చిన్నగా నవ్వారు. ఆ క్షణమే పరమ పవిత్రమని టెంకాయకొట్టి పని ప్రారంభించారు. మురళీధరుని విగ్రహం చేయమని శిల్పులను నియమించారు. భవనం కట్టుబడి సక్రమంగా సాగుతున్నందుకు బూటీ పొంగిపోయాడు.

వేగంగా పెరిగిపోతున్న శిరిడీ వైభవం చూచి పారవశ్యంతో రోజులు పరుగెడుతున్నాయి. సం॥ 1918లో కొద్ది నెలలు గడిచాయి. తరచు శిరిడీ దర్శించే ఉద్ధవేశ్‌బువా, శ్రీమతి చంద్రాబాయిబోర్కర్‌లతో ఒకరోజు సాయి,

"ఇకనుంచీ మీరు శ్రమపడి తరచూ శిరిడీ రానక్కరలేదు" అన్నారు. కొన్నిరోజుల తరువాత బడేబాబా కుమారుడు కాశిమ్‌కు కోడి పలావు తినిపించి సాయి, "నీవు ఔరంగాబాద్‌లో ఫకీరు షంషుద్దీన్‌మియాను ఈ రూ. 250/-లతో 'మౌలు', 'కవ్వాలి', 'నియాజ్' జరిపించమను. తర్వాత ఫకీరు బన్నేమియా మెడలో నేనిచ్చే ఈ పూలమాల వేసి,- - "(ముస్లిముల పంచాంగంలో) 9వ నెలలో, 9వ రోజున అల్లాహ్ వెలిగించిన దీపం అల్లాహ్‌యే తీసుకుపోతారు, ఆయన దయ అలా వున్నది అని చెప్పు" అన్నారు. బాబా యిచ్చిన పైకము, పూలమాల తీసుకుని కాశిమ్, చోటేఖాన్, అమీర్‌లు ముగ్గురూ ఔరంగాబాదు చేరారు. స్టేషన్‌లో ఫకీరు షంషుద్దీన్ రైలువద్దకొచ్చి, "సాయి ఫకీరు వద్దనుండి వచ్చినదెవరు?" అని విచారిస్తున్నారు. వాళ్ళు నమస్కరించగానే వాళ్ళు చెప్పదలచిన వార్తగూడ ఆయనే చెప్పారు!! తర్వాత ఆ ఫకీరు ఆ ముగ్గురికీ తన ఇంట భోజనం పెట్టి, బాబా పంపిన పైకంతో అన్నదానము (నియాజ్), కవ్వాలీ, సంకీర్తనలు (మౌలు) విధిగా జరిపించారు. మరురోజు అందరూ బన్నేమియాగారి దగ్గరకు చేరారు. ఆయన ఒక చేయి ఆకాశంవైపు, రెండవ చేయి నేలవైపు చాచి నిశ్చేష్టులై నిలబడియున్నారు. అక్కడ అరేబియా నుండి వచ్చిన కొందరు భక్తులున్నారు. ఆ స్థితిలో ఆయనను పలుకరిస్తే ఆ ఫకీరు ఉగ్రులై మీదకొస్తారని వారు హెచ్చరించారు. కాని గంటయినా ఆయన మేల్కోలేదు. చివరకు ఆయన మెడలో మాలవేశాక వెంటనే మేల్కొని, పైనున్న చేతిని దించారు. సాయి పంపిన సందేశము విని కొద్దిక్షణాలు ఆకాశంవైపు చూచి కన్నీరు కార్చారు. ఆ ముగ్గురికీ దాని భావమేమో తెలియలేదు.

అక్టోబరు నెల ప్రవేశించింది. బాబా అంతకు కొద్దిరోజుల ముందు నుండే వాఝే అనే భక్తునిచేత రోజూ "రామ విజయం" అనే గ్రంథం నియమంగా చదివించుకొని విన్నారు. ఆరోజు బాబా భిక్షకు వెళ్ళారు. వారు తమ గురుప్రసాదమని ప్రాణప్రదంగా చూచుకొనే ఇటుక మశీదులో నేలపై నున్నది. నిత్యమూ దానికి మహల్సాపతి, కాశీరామ్ షింపీలు అభిషేకము, పూజచేసి, ధుని దగ్గరనున్న స్తంభం ప్రక్కన పెట్టేవారు. ఆనాడు మాధవ్ ఫస్లే మశీదు చిమ్ముతూ, దానిపై దుమ్ముపడకుండా చేతిలోకి తీసుకోగానే, అది జారి క్రిందపడి విరిగిపోయింది. సాయి కోపిస్తారని ఫస్లే భయంతో వణికిపోయాడు. కొద్దిసేపట్లో సాయి రానేవచ్చారు. విరిగిన యిటుక చూచి కోపించలేదు. దానిని చెక్కిలికి ఆనించుకొని కన్నీరు కారుస్తూ, "విరిగినది ఇటుక కాదు, నా ప్రారబ్ధం. ఇది నా జీవిత సహచరి, ప్రాణానికి ప్రాణం. దాని సహాయంతోనే నేను ఆత్మను ధ్యానించేది. అది విరిగిపోయింది, ఇక నేనెక్కువ కాలం జీవించను" అన్నారు. అప్పుడు బాబా అనుమతిస్తే ఆ రెండు ముక్కలనూ వెండి తీగతోగాని, లేక బంగారు తీగతోగాని కలిపి గట్టిగా చుట్టించి యిస్తానన్నాడు బూటీ. కాని బాబా అందుకు అంగీకరించలేదు.

అక్టోబరు 3న పురందరే, దీక్షితులు దర్శనానికి రాగానే, "నేను ముందు వెళ్తాను, మీరు వెనుక వస్తారు.", **"నా సమాధి మాట్లాడుతుంది. నా మట్టి సమాధానం చెబుతుంది; నా నామం పలుకుతుంది"** అని వెంటనే ఊదీ యిచ్చి, వారిని పంపివేశారు. ఆ మాటలెవరికీ అర్థంగాలేదు. కొద్ది రోజుల తర్వాత మహల్సాపతితో, "నేను యిక్కడ నుండి ఎక్కడికైనా వెళ్ళిపోతాను" అన్నారు.

నవరాత్రులు ఆరంభమవుతూనే తాత్యాకు భయంకరమైన జబ్బు చేసింది. అతడు మశీదుకు గూడ వెళ్ళలేకపోయాడు. బాబాకు గూడ తీవ్రంగా జ్వరమొచ్చి, రోజురోజుకీ ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. బూటీ వాడాను పావనం చేయకుండానే బాబా సమాధి అవుతారని భక్తులు భయపడ్డారు. అయినా ఆయన నిత్యమూ తాత్యాకు ఊదీ పంపేవారు. ఒకరోజు భోజనానికి అతనిని మశీదుకు రమ్మని పాయసం తినిపించారు. అతడెంతో కష్టపడి మ్రింగాడు. అప్పుడతని నొసట విభూతి పెట్టి, "తాత్యా! మొదట మనిద్దరి కోసం రెండు ఊయలలు తెప్పించాను. కాని మరలా మనస్సు మార్చుకున్నాను. నేను ఒక్కడినే వెళ్తున్నాను, నువ్వింటికి వెళ్ళు" అని అతనిని

కూర్చునే వుండేవారు.

అక్టోబరు 15, 1918న విజయదశమి, తెల్లవారేసరికి బాబా చాలా బలహీనంగా వున్నారు. అయినా దర్శనానికి వస్తున్న భక్తులను ఆదరిస్తూనే వున్నారు. ఇంతలో రామచంద్రపాటిల్, బాలాషింపీలు భయపడినట్లే తాత్యాకు నాడి బలహీనమవుతోందని కబురు వచ్చింది. మధ్యాహ్న ఆరతి కాగానే భక్తులందరినీ భోజనాలకు పంపారు బాబా. శ్రీమతి లక్ష్మీబాయి, భాగోజి, బయ్యాజి అప్పాకోతే పాటిల్, బాలాషింపీ, నిమోన్కర్, శ్యామాలు మాత్రం ఆయన దగ్గరే వుండిపోయారు. అపుడు బాబా, "నాకిక్కడ ఏమీ బాగాలేదు, ఆ 'దగదీవాడా' (రాతిమేడ, అంటే బూటీవాడా)కు తీసుకుపొండి. అక్కడ నాకు సుఖంగా వుంటుంది" అన్నారు. ఆయన ఆసనంమీద కూర్చొని మాధవ్‌ఫస్లేనడిగి 'పాన్' (తాంబూలం) తీసుకున్నారు. తర్వాత ఆయన మంచినీళ్ళు త్రాగుతుండగా మధ్యలో మ్రింగుడుపడక సగం నీరు బయటకు వచ్చి వారి కళ్ళు అర్థ నిమీలితాలయ్యాయి. అప్పుడాయన లక్ష్మీబాయిషిండేను పిలిచి మొదట 5, తర్వాత 4 రూపాయ నాణేలూ యిచ్చి, వాటిని జాగ్రత్తగా వుంచుకోమన్నారు. అబ్దుల్లాను వెంటనే రమ్మని కబురు చేశారు. అతడు కొద్దిసేపాగి వస్తానని కబురు చేశాడు. సాయి చిన్నగా నవ్వి, తమకు మశీదులో బాగుండలేదని, బూటీవాడాకు తీసుకెళ్తే బాగుంటుందనీ చెప్పి, బయ్యాజీ అప్పాకోతే పాటిల్ వైపుకు వొరిగి కన్నుమూసారు. భాగోజి అది గమనించి, నిమోన్కర్‌తో చెప్పాడు. అతడు సాయినోట్లో కొంచెం నీరుపోసి, అది బయటకు వచ్చేయడం చూచి అందరూ పెద్దగా ఏడ్చారు. ఆ కబురు వినగానే డాక్టరు పిళ్ళే బాబాకు నాడి చూచి కంట నీరుపెట్టాడు. సాయి శరీరం విడచారని వినగానే గ్రామస్థులు, భక్తులు హృదయవిదారకంగా శోకాలు పెడుతూ మశీదు చేరారు. క్షణంలో శిరిడీ యావత్తు జీవచ్ఛవమైంది. అబ్దుల్లా పరుగున అక్కడకు చేరి, తన దురదృష్టానికెంతో దుఃఖించాడు. భక్తులు నమస్కరించుకోడానికి వీలుగా బాబా శరీరాన్ని కూర్చోబెట్టారు. అక్కడకెందరు భక్తులు చేరారంటే, " ఆ రద్దీలో సుమారు 5 గంటల సేపు నాకు బాబా దేహాన్ని చూచే అవకాశమే కలుగలేదు'' అంటాడు నృపతీ పాటిల్. బాబా శరీరం మీద లెక్కలేనన్ని పూలమాలలు, రాసులు రాసులుగా పువ్వులూ వేస్తున్నారు. ఎప్పుడూ భయము, దుఃఖము ఎరుగని నానావల్లీ గూడ ఆ రోజు కన్నీరు తుడుచుకుంటూ కొద్దిసేపు అక్కడ నిలబడి తర్వాత మారుతి ఆలయానికి వెళ్ళిపోయాడు. అప్పటినుండి 13 రోజులపాటు, "ఓ మామా! నీవులేక నేను బ్రతుకలేను. నేనూ వచ్చేస్తాను" అని శోకాలు పెడుతూ, అన్న పానీయాలు గూడ మాని సమాధి చెందాడు! మరో చిత్రం; సాయి నిర్యాణమైన కొద్ది గంటలలోనే తాత్యా ఆరోగ్యం బాగుపడింది.

సాయి కోరికననుసరించి వారి దేహాన్ని బూటీవాడాలో సమాధి చేయడానికి భక్తులు సిద్ధం చేస్తున్నారు. ఇంతలో కుశాల్‌చంద్ ఆధిపత్యాన కొందరు ముస్లిములు తమ మతానుసారం ఆ దేహాన్ని ఆరుబయట సమాధి చేయాలని పట్టుబట్టడంతో భక్తులలో వివాదం చెలరేగి ఎంతకూ తెగలేదు. చివరకు ఎక్కువమంది భక్తులు ఎలా కోరితే అలా చేయాలని పెద్దలు రెండు పక్షాలవారి సంతకాలు, వేలిముద్రలు సేకరిస్తే సాయి సంకల్పమే నెగ్గింది. బూటీవాడలో మురళీధరుని విగ్రహ ప్రతిష్ఠకని ఏర్పరచిన వేదికక్రింద సాయి దేహాన్ని 17వ తేదీన సమాధిచేసి, దానిపై వారి పటముంచారు. అంత్యక్రియలలో బాలాభాటే ప్రధాన పాత్ర వహించాడు. సాయికి గురుప్రసాదంగా లభించిన యిటుక విరిగింది గదా! దాని ముక్కలు రెండూ కలిపి వెండితీగతో కట్టి సమాధిలో బాబా తలక్రింద వుంచారు. అలానే బాబా దగ్గర ఎప్పుడూ ఒక చిన్నమూట వుండేది. ఆయన దానినెప్పుడూ ఎవరినీ ముట్టుకోనిచ్చేవారు గాదు. వారు మహాసమాధి చెందాక చూస్తే, అందులో వారికి కాశీరామ్ ఏనాడో సమర్పించుకున్న ఆకుపచ్చని పాత కఫ్నీ, టోపీ వున్నాయి. దానిని గూడ సమాధిలో వుంచారు. ఆరోజున భక్తులు రూ. 2400/- లు పోగుచేసి, భారీయెత్తున అన్న సంతర్పణ చేసారు.

కూర్చునే వుండేవారు.

అక్టోబరు 15, 1918న విజయదశమి, తెల్లవారేసరికి బాబా చాలా బలహీనంగా వున్నారు. అయినా దర్శనానికి వస్తున్న భక్తులను ఆదరిస్తూనే వున్నారు. ఇంతలో రామచంద్రపాటిల్, బాలాషింపీలు భయపడినట్లే తాత్యాకు నాడి బలహీనమవుతోందని కబురు వచ్చింది. మధ్యాహ్న ఆరతి కాగానే భక్తులందరినీ భోజనాలకు పంపారు బాబా. శ్రీమతి లక్ష్మీబాయి, భాగోజి, బయ్యాజి అప్పాకోతే పాటిల్, బాలాషింపీ, నిమోన్కర్, శ్యామాలు మాత్రం ఆయన దగ్గరే వుండిపోయారు. అపుడు బాబా, "నాకిక్కడ ఏమీ బాగాలేదు, ఆ 'దగదీవాడా' (రాతిమేడ, అంటే బూటీవాడా)కు తీసుకుపొండి. అక్కడ నాకు సుఖంగా వుంటుంది" అన్నారు. ఆయన ఆసనంమీద కూర్చొని మాధవ్‌ఫస్లేనడిగి 'పాన్' (తాంబూలం) తీసుకున్నారు. తర్వాత ఆయన మంచినీళ్ళు త్రాగుతుండగా మధ్యలో మ్రింగుడుపడక సగం నీరు బయటకు వచ్చి వారి కళ్ళు అర్థ నిమీలితాలయ్యాయి. అప్పుడాయన లక్ష్మీబాయిషిండేను పిలిచి మొదట 5, తర్వాత 4 రూపాయ నాణేలూ యిచ్చి, వాటిని జాగ్రత్తగా వుంచుకోమన్నారు. అబ్దుల్లాను వెంటనే రమ్మని కబురు చేశారు. అతడు కొద్దిసేపాగి వస్తానని కబురు చేశాడు. సాయి చిన్నగా నవ్వి, తమకు మశీదులో బాగుండలేదని, బూటీవాడాకు తీసుకెళ్తే బాగుంటుందనీ చెప్పి, బయ్యాజీ అప్పాకోతే పాటిల్ వైపుకు వొరిగి కన్నుమూసారు. భాగోజి అది గమనించి, నిమోన్కర్‌తో చెప్పాడు. అతడు సాయినోట్లో కొంచెం నీరుపోసి, అది బయటకు వచ్చేయడం చూచి అందరూ పెద్దగా ఏడ్చారు. ఆ కబురు వినగానే డాక్టరు పిళ్ళే బాబాకు నాడి చూచి కంట నీరుపెట్టాడు. సాయి శరీరం విడచారని వినగానే గ్రామస్థులు, భక్తులు హృదయవిదారకంగా శోకాలు పెడుతూ మశీదు చేరారు. క్షణంలో శిరిడీ యావత్తు జీవచ్ఛవమైంది. అబ్దుల్లా పరుగున అక్కడకు చేరి, తన దురదృష్టానికెంతో దుఃఖించాడు. భక్తులు నమస్కరించుకోడానికి వీలుగా బాబా శరీరాన్ని కూర్చోబెట్టారు. అక్కడకెందరు భక్తులు చేరారంటే, " ఆ రద్దీలో సుమారు 5 గంటల సేపు నాకు బాబా దేహాన్ని చూచే అవకాశమే కలుగలేదు" అంటాడు నృపతీ పాటిల్. బాబా శరీరం మీద లెక్కలేనన్ని పూలమాలలు, రాసులు రాసులుగా పువ్వులూ వేస్తున్నారు. ఎప్పుడూ భయము, దుఃఖము ఎరుగని నానావల్లీ గూడ ఆ రోజు కన్నీరు తుడుచుకుంటూ కొద్దిసేపు అక్కడ నిలబడి తర్వాత మారుతి ఆలయానికి వెళ్ళిపోయాడు. అప్పటినుండి 13 రోజులపాటు, "ఓ మామా! నీవులేక నేను బ్రతుకలేను. నేనూ వచ్చేస్తాను" అని శోకాలు పెడుతూ, అన్న పానీయాలు గూడ మాని సమాధి చెందాడు! మరో చిత్రం; సాయి నిర్యాణమైన కొద్ది గంటలలోనే తాత్యా ఆరోగ్యం బాగుపడింది.

సాయి కోరికననుసరించి వారి దేహాన్ని బూటీవాడాలో సమాధి చేయడానికి భక్తులు సిద్ధం చేస్తున్నారు. ఇంతలో కుశాల్‌చంద్ ఆధిపత్యాన కొందరు ముస్లిములు తమ మతానుసారం ఆ దేహాన్ని ఆరుబయట సమాధి చేయాలని పట్టుబట్టడంతో భక్తులలో వివాదం చెలరేగి ఎంతకూ తెగలేదు. చివరకు ఎక్కువమంది భక్తులు ఎలా కోరితే అలా చేయాలని పెద్దలు రెండు పక్షాలవారి సంతకాలు, వేలిముద్రలు సేకరిస్తే సాయి సంకల్పమే నెగ్గింది. బూటీవాడలో మురళీధరుని విగ్రహ ప్రతిష్ఠకని ఏర్పరచిన వేదికక్రింద సాయి దేహాన్ని 17వ తేదీన సమాధిచేసి, దానిపై వారి పటముంచారు. అంత్యక్రియలలో బాలాభాటే ప్రధాన పాత్ర వహించాడు. సాయికి గురుప్రసాదంగా లభించిన యిటుక విరిగింది గదా! దాని ముక్కలు రెండూ కలిపి వెండితీగతో కట్టి సమాధిలో బాబా తలక్రింద వుంచారు. అలానే బాబా దగ్గర ఎప్పుడూ ఒక చిన్నమూట వుండేది. ఆయన దానినెప్పుడూ ఎవరినీ ముట్టుకోనిచ్చేవారు గాదు. వారు మహాసమాధి చెందాక చూస్తే, అందులో వారికి కాశీరామ్ ఏనాడో సమర్పించుకున్న ఆకుపచ్చని పాత కఫ్నీ, టోపీ వున్నాయి. దానిని గూడ సమాధిలో వుంచారు. ఆరోజున భక్తులు రూ. 2400/- లు పోగుచేసి, భారీయెత్తున అన్న సంతర్పణ చేసారు.

బూటీవాడాలో తమను పెద్దలు సేవిస్తుంటారన్నారు బాబా. పెద్దలంటే శ్రీమంతులని తలచేటట్లయితే బూటీకంటే పెద్దలెవరుంటారు? మురళీధరునికని నిర్మించిన మందిరంలో బాబా దేహాన్ని సమాధి చెయ్యడంకంటే ఘనమైన సత్కారమేమున్నది? ఈనాటికీ కోటీశ్వరులెందరో శిరిడీలో వైభవంగా ఉత్సవాలు చేస్తున్నారు. కాని ధనానికి సాయిదృష్టిలో ధాన్యపు గింజకున్నంత విలువగూడ లేదు. కనుక పెద్దలంటే మహాత్ములని వారి భావం. రానున్న సాయి ర్యాణాన్ని షంసుద్దీన్, బన్నేమియా వంటి యోగులు ముందుగానే ఇస్లాం పద్ధతిలో గౌరవించారు. అలానే ఖాండేష్‌లో శ్రీ గురుగోవిందులనే మహాత్ముడుండేవారు. వీరు సాయికి గురుబంధువని వినికిడి. వీరికి 12-10-1918న తీవ్రంగా జ్వరమొచ్చింది. విజయదశమినాడు భక్తులతో ఆయన, "నేడు సాయి అనే దివ్యజ్యోతి చంద్రునిలో లీనం కాబోతున్నది" అన్నారు. భక్తుడు మదన్‌పాటిల్ తనకు తెలిసిన సాయి భక్తులందరికీ వెంటనే ఆ విషయం తెలిపాడు. సాయి సమాధి చెందారని వినగానే శ్రీ గురుగోవిందులు తమ శిష్యులందరినీ స్నానం చేయమన్నారు. ఈయన బాబాను, "ఆ గురుచంద్రులు" అనేవారు. ఎందరికో దైవ స్వరూపులుగా పూజింపబడిన మెహర్‌బాబా, స్వామి ముక్తానంద (గణేశ్‌పురి) వంటి ప్రముఖ సాధువులెందరో సాయి సమాధిని దర్శించారు. స్వామి పూర్ణానంద (శ్రీశైలం) గారితో వారి గురువు రాఖాడీబాబా, "శిరిడీలో ఒక సప్తాహం సాయిని సేవించి, ఆయన ప్రేరేపించినచోట ఆశ్రమవాసివై వుండు" అని ఆదేశించారు. ఇంకెందరో మహాత్ములు శిరిడీ రాకున్నా సాయిని సేవిస్తూనే వున్నారు. పెద్దపెద్దవారు తమను సేవిస్తుంటారని శ్రీ సాయి చెప్పినది ఈ విషయమే.

శరీరమే తామని భ్రమించే పామరులకు జనన మరణాలుంటాయి. మృత్యువుపై విజయం సాధించినవారే మహాత్ములు, సాయి సశరీరులుగా వున్నప్పుడే మనలా శరీర పరిమితులుగా ఎన్నడూ లేరు. అన్ని రూపాలలో వున్న పరమాత్మగా జీవించారు. అలాంటి వారికి మరణమెలా సంభవం?

భౌతిక శరీరంతో వున్నప్పుడే మృత్యువుపై సాయి విజయంతో యిదెంత సత్యమో భక్తులొకసారి చూచారు. ఆగష్టు 13, 1886వ సాయి తీవ్రమైన ఉబ్బసంతో బాధపడ్డారు. రాత్రి 10 గం॥లకు మహల్సాపతితో, "నేను అల్లాహ్ వద్దకు వెళ్తున్నాను. వస్తే మూడు రోజులలో వస్తాను. అలా రాకుంటే శరీరాన్ని ఆరుబయట పాతిపెట్టి, గుర్తుగా రెండు జండాలు పాతు" అని చెప్పి, అతని ఒడిలో ఒరిగిపోయారు. శ్వాస, నాడి నిలిచిపోయాయి. సాయి మరణించారని తలచి జనం గుమిగూడారు. ఆ ఊరి కరణం పంచాయితీగూడ జరిపించాడు. శవాన్ని యిక ఎక్కువ సమయముంచక అంత్యక్రియలు చేయాలని గ్రామస్తులు తొందరచేసారు. కాని మహల్సాపతి పట్టుబట్టి మూడు రోజులు సాయి తల తన ఒడిలో వుంచుకొని కూర్చున్నాడు. మరోవంక అంత్యక్రియలు తమ తమ మతానుసారం చేయాలని హిందువులు, ముస్లిములు పట్టుబట్టారు. ఘర్షణ తప్పదనుకొని ప్రక్క గ్రామాలవారు తమ పక్షాలను బలపరచుకోవాలని శిరిడీ చేరుకున్నారు. గ్రామాధికారికి దిక్కుతోచక పోలీసుపటేల్ ద్వారా అహ్మద్‌నగర్ జిల్లా కలెక్టరుకు కబురు చేశాడు. "విదేశీయులమయిన మేమేం చేసినా ప్రజలు ఉద్రిక్తులవుతారు. గ్రామపెద్దలే ఎలాగో చక్కబెట్టండి. కాని సాయి తిరిగి బ్రతికితే నాకు తెలుపండి దర్శిస్తాను, క్రీస్తుతప్ప మరెవ్వరూ మరణించాక తిరిగి జీవించలేదు" అన్నాడు కలెక్టర్.

గ్రామ పెద్దలు ఈ సంగతి ప్రజలకు తెల్పక యుక్తిగా, కలెక్టర్ ఏ క్షణాన్నైనా వచ్చి తగు చర్య తీసుకుంటారని, ఈలోగా త్వరపడి ఏమైనా చేస్తే శిక్షిస్తారనీ చెప్పారు. ఆగష్టు 16, 1886 తెల్లవారు ఝామున 3 గం॥లకు శరీరంలో నాడి, శ్వాస ప్రారంభమై కొద్దిసేపట్లో సాయి లేచారు! భక్తుల సంతోషము, ప్రజల ఆశ్చర్యము వర్ణనాతీతం! శ్యామా మాత్రం ఆయనను, "దేవా! ఎక్కడికి పోయావు, ఏం చేశావు?" అనడిగాడు. బాబా నవ్వి, "అల్లాహ్ వద్దకెళ్ళాను. మొదట నేను తిరిగి రాదలచలేదు! కాని అల్లాహ్, 'నీవు చేయవలసినదెంతో వున్నది. బెంగాల్‌లో గదాధర్ అనే

భక్తుడు నాలో కలవాలని ఆరాటపడుతున్నాడు. కాని అతని పుణ్యఫలం, అవతార కార్యం యింకా మిగిలాయి, నీవవి తీసుకొని అతనిని విడుదలచేసి, నీ స్థలానికి వెళ్ళు!' అన్నారు. నేనలానే చేసాను'' అన్నారు. ఆశ్చర్యంతో శ్యామాకు మాట పెగల్లేదు. తెల్లవారుతూనే సాయి ఎప్పటిలా తమ నిత్యకృత్యానికుపక్రమించారు. ఖండయోగం సిద్ధించిన సాయికి యిది ఒక లెక్కా? ఈ వార్త తెలియగానే ఎందరోవచ్చి సాయిని దర్శించారు. వారిలో కలెక్టరొకడు. ఇంకో విశేషం. ఆ రోజు రాత్రి 1 గం॥ 2 ని॥లకే శ్రీరామకృష్ణ పరమహంస నిర్యాణమయ్యారు. వారి అసలు పేరు గదాధరుడు.

సమాధి చెందిన నాటి రాత్రి హనుమాన్ ప్రసాద్ జోషీ యింటి గోడకు తగిలించిన బాబాపటము అకస్మాత్తుగానూ, నిష్కారణంగానూ చాలాసేపు బాగా వూగింది. విలేపార్లేలోని మాధవరావ్ దీక్షిత్ అను భక్తునికి కలలో నాసిక్‌లోనున్న ఒక గొప్పయోగి మహాసమాధి చెందుతున్నట్లు కలవచ్చింది.

అస్తమించిన సూర్యుడు మరలా ఉదయించాడు! బాబా సమాధి చెందిన మరుసటి తెల్లవారుఝామునే పండరిపురంలో దాసగణుకు, స్వప్నంలో బాబా కన్పించి, "మశీదు కూలిపోయింది. నూనె వర్తకులు, యితర వర్తకులు నన్నెంతో వేధించారు. అందుకే ఆ చోటు విడచిపోయాను. ఆ విషయం చెప్పడానికే వచ్చాను. నీవు త్వరగా వెళ్ళి, నా సమాధిని పూలతోకప్పు!" అన్నారు. తెల్లవారి శిరిడీనుంచి జాబు రానే వచ్చింది. అతను వెంటనే శిష్యులతో శిరిడీచేరి, సమాధి పూజ, ఏకాహము, అన్నదానము చేసాడు. సాయి ఆరోజే ఉదయం లక్ష్మణ్ మామా జోషీకి స్వప్నంలో కనిపించి, "నేను మరణించాననుకొని ఈ రోజు జోగ్ ఆరతివ్వడానికి రాడు. నీవు వచ్చి, పూజ, ఆరతి చెయ్యి" అని చెప్పారు. అతడు వెంటనే వెళ్ళి సాయి దేహానికి ఆ సేవ జరిపించాడు. నాటి మధ్యాహ్నం మిగిలిన భక్తులతో కలసి జోగ్ సాయి దేహానికి పూజ, ఆరతి చేసాడు. బాబా చేతి వేళ్ళు తెరచి దక్షిణ అందులో పెట్టాడు. సమాధియైన 21 గం॥ల తర్వాత గూడ సాయి వేళ్ళు బిగిసిపోకుండా సులువుగా తెరిస్తే తెరుచు కున్నాయి. మళ్ళీ మూస్తే మూసుకున్నాయి. దశమినాటి రాత్రంతా బూటీవాడాలో సమాధి త్రవ్వుతున్నారు. బుధవారం సాయంత్రం బాబా శరీరాన్ని నాలుగు చక్రాలుగల ఒక వాహనంపై వుంచి, పైన అర్ధచంద్రాకృతిలో ఆచ్ఛాదన నేర్పాటుచేసి, గ్రామమంతా ఊరేగించి బూటీవాడాలోని హాలులో వుంచారు. సుమారు 36 గం॥ల తర్వాత గూడ సాయి శరీరం కొంచెం గూడ బిగవక కఫ్నీ విప్పడంగూడ ఎంతో తేలికగా వీలైంది, బుధవారం బాబా నోటివెంట కొద్ది రక్తమొచ్చింది.

బాబా సమాధియైన మరునాటి రాత్రి 12-30 గం॥లకు శ్రీమతి ప్రధాన్‌కు ఒక కల వచ్చింది. ఆయన సమాధి చెందుతుంటే చూచి, "బాబా చనిపోతున్నారు!"అని కేకలు పెడుతున్నది. అపుడు బాబా, "మహాత్ములు చనిపోరు. సమాధి అవుతారు" అన్నారు. మరుక్షణమే ఆయన శరీరం నిశ్చలమైంది. అందరూ దుఃఖిస్తున్నారు. తెల్లవారేసరికి సాయి మహాసమాధి చెందిన వార్త అందింది.

మూడవరోజు తెల్లవారుఝామున యం. డబ్ల్యు. ప్రధాన్ వదినగారికి స్వప్నంలో బాబా కన్పించి, "మీ సంచిలోనున్న పీతాంబరం పంపి నా సమాధిపై కప్పించండి!" అన్నారు. వెంటనే మెలకువ వచ్చి చాలా సం॥లుగా, వుతికిన ఒక పీతాంబరం వారి సంచిలో వున్న సంగతి జ్ఞాపకమొచ్చి, ఉదయమే దానిని శిరిడీ పంపారు. సం॥ 1923 వరకు తరచు దానినే బాబా సమాధిమీద కప్పేవారు. బాబాసమాధియైన తర్వాత 7వ రోజున ఉపాసనీబాబా కాశీ వెళ్ళి, 1100 మంది బ్రాహ్మణులచేత విశ్వేశ్వరునికి అభిషేకం చేయించి, వారందరికీ భోజనము, దక్షిణ, శాలువలు యిచ్చారు. బొంబాయి భక్తులు 13 వ రోజున హిందూపద్ధతిన రూ. 3000/- ల ఖర్చుతో 3 వేల మందికి పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం పెట్టారు. తర్వాత మాసికము రోజున దాసగణు గూడ అంత వైభవంగానూ

చేసాడు. ఆ రోజునే సాయి మరో భక్తునికి స్వప్న దర్శనమిచ్చి, ఆ రోజు ప్రత్యేకపూజ, పేదలకు అన్నదానం చేయమని చెప్పగా, అతడా విధంగానే చేసాడు. త్రైమాసికమప్పుడు రూ. 5000/- ల ఖర్చుతో సంతర్పణ, వస్త్రదానములతో పాటు, ఆ కార్యం జరిపించిన బ్రాహ్మణులకు పట్టుబట్టలు, వెండి గ్లాసులు దానమిచ్చాడు దాసగణు. అప్పట్లో సాయి సంస్థానానికి దాసగణు అధ్యక్షుడుగా వున్నాడు.

★★★